తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
సోమవారం
26 ఫిబ్రవరి 2024
సంపుటి : 01
సంచిక :269
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper :
WWW.tharangalu.com
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

మల్కాజిగిరి బరిలో ఎవరు?



- లోక్‌సభ అభ్యర్థుల ప్రకటనపై పార్టీల కసరత్తు
- బీఆర్‌ఎస్ నుంచి భద్రారెడ్డి..బీజేపీ నుంచి ఈటల పేర్లు దాదాపు ఖరారు
- కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ
- ఈ నెల 29న బీజేపీ మొదటి జాబితా

తరంగాలు-సిటీబ్యూరో

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ మరో పది రోజుల్లో వెలువడే అవకాశం ఉంది. మరోపక్క ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కోసం తీవ్ర కసరత్తు జరుగుతోంది. ఈ నెల 29న బీజేపీ మొదటి జాబితా విడుదల కానుంది. ఇందులో మల్కాజిగిరి అభ్యర్థి పేరు ఉంటుందా..? మరో విడతలో ఖరారు అవుతుందో తేలనుంది. ఇక కాంగ్రెస్‌లో దరఖాస్తు ప్రక్రియ ముగిసిన తర్వాత అభ్యర్థి ఎంపిక ప్రక్రియ తుది దశకు వచ్చింది. దరఖాస్తు చేసుకున్న వారి పేరును ప్రకటిస్తారా..? లేక కొత్త వారిని బరిలో దించుతారా..? అనేది చూడాల్సి ఉంది. బీఆర్‌ఎస్ నుంచి పెద్దగా పోటీ లేకపోవడంతో అభ్యర్థి ప్రకటన ఈజీ కానుంది. మార్చి మొదటి వారంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉంది. మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ 'మినీ ఇండియా'. ఇక్కడ దాదాపు 40 లక్షల జనాభా ఉంది. ఇందులో 7 లక్షల వరకు నార్త్ ఇండియన్స్ ఉండటంతో బీజేపీ ఈ సెగ్మెంట్‌పై కన్నేసింది. దీనికితోడు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సెగ్మెంట్ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో

-మిగతా 2 లో

సుదర్శన్ సేతును ప్రారంభించిన ప్రధాని మోడీ

- దేశంలో అతి అతిపొడవైన కేబుల్ బ్రిడ్జి

తరంగాలు- ద్వారక:

దేశంలోనే అతిపొడవైన కేబుల్ బ్రిడ్జిని ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. గుజరాత్‌లోని ద్వారకలో ఈ వంతెనను నిర్మించారు. మొత్తం 2.3 కిలోమీటర్ల పొడవున్న దీనికి 'సుదర్శన్ సేతు' అని పేరు పెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారక తో అనుసంధానిస్తుంది. ఈ వంతెన నిర్మాణానికి 2017 అక్టోబర్‌లో ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. మొత్తం

-మిగతా 2 లో

ప్రశ్నించాలంటే పార్లమెంటులో గులాబీ జెండా ఎగరాలి

- దాడులకు భయపడేది లేదు
- ఇటుకలతో దాడి చేస్తే.. రాళ్లతో ప్రతిఘటిస్తాం
- నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు: మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తరంగాలు-మహబూబ్‌నగర్

తెలంగాణ నిధులపై పార్లమెంటులో ప్రశ్నించాలంటే రాష్ట్రంలోని పార్లమెంటు నియోజకవర్గాలన్నింటిలో బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించుకోవాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, అచ్చంపేట నియోజకవర్గాల విస్తృతస్థాయి సమా వేశాలను నిర్వహించారు. ఆయా సమావేశాల్లో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారం ఉంది కదాని విర్రవీగుతూ ఇటుకలతో దాడి చేస్తోందని, దానిని మేము ప్రతిఘటిస్తామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుకోకుండా అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిగా పార్లమెంటులో ప్రశ్నించాలంటే.. గులాబీ జెండా ఎగరాలి రేవంత్ రెడ్డిని ప్రకటించి ఉంటే కచ్చితంగా నూటికి నూరుపాళ్ళు కాంగ్రెస్ ఓటమి చెందేదని గుర్తు చేశారు. సాధ్యం కానీ గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పుడు ఆ ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. కుటుంబంలో ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చెల్లిస్తామని చెప్పారని, దీనికోసం రాష్ట్రంలో 1.65 కోట్ల మంది మహిళలు ఎదురుచూస్తున్నారని అన్నారు. అలాగే, రూ.500కే సిలిండర్ కోసం 1.24కోట్ల మంది, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం 1.34 కోట్ల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఈ పథకాలు అమలు చేయడానికి అనేక కొర్రీలు పెడుతూ పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వేసవి ప్రారంభంలోనే తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని

-మిగతా 2 లో

రాహుల్ యాత్రకు అఖిలేశ్ మద్దతు

- వీస్తున్న మార్పు పవనాలు
- అగ్రాలో జోరుగా సాగిన రాహుల్ యాత్ర

తరంగాలు -లక్నో :

ఉత్తరప్రదేశ్ మార్పునకు సిద్ధమైందని, మార్పు పవనాలు వీస్తున్నా యని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఆదివారం నాడు ఉత్తరప్రదేశ్‌లోని అగ్రాలోకి ప్రవేశించింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత రాహుల్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. యాత్రలో పాల్గొని మద్దతు తెలియజేశారు. తొలుత రాహుల్, అఖిలేశ్, కాంగ్రెస్ మరో నేత ప్రియాంక గాంధీ రాజ్యాంగ రచయిత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఆ తర్వాత రాహుల్, అఖిలేశ్, ప్రియాంక ముగ్గురూ జోడో యాత్రలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. యాత్ర అసాంతం ఉల్లాసంగా, ఉత్తేశంగా సాగింది. రాహుల్, అఖిలేశ్ సెల్ఫీ తీసుకుంటున్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ బీజేపీ ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. సామాజిక మాధ్యమాల్లోనూ బిజెపిపై తనరీతిలో విమర్శలు గుప్పిస్తూ అఖిలేశ్ యాదవ్‌తో ఉన్న ఫొటోలను రాహుల్ పోస్టు చేశారు. 'మార్పు పవనాలు వీస్తున్నాయి. ఉత్తరప్రదేశ్ మార్పునకు సిద్ధమైంది'

-మిగతా 2 లో

హాజరు కాలేను

- సుప్రీంకోర్టులో కేసుండగా ఎలా పిలుస్తారు
- సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ

తరంగాలు- హైదరాబాద్

ముందే నిర్ణయించిన కార్యక్రమాలున్నందున సీబీఐ విచారణకు ఇప్పట్లో హాజరు కాలేనని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. లిక్కర్ కేసులో విచారణకు ఈ నెల 26న ఢిల్లీలోని సీబీఐ కార్యాలయానికి రావాలని ఇచ్చిన నోటీసులకు స్పందిస్తూ ఆదివారం రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద జారీ చేసిన నోటీసులను రద్దు చేయడం లేదా ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు..

-మిగతా 2 లో

సూసైడ్ చేసుకోవాలనుకున్న

-డిప్రెషన్‌తోనే గంజాయికి బానిస
-తన పరిస్థితి భాగలేదని ఏడుస్తు చెప్పిన షణ్ముఖ్
-ప్రేమ విఫలమె కారణమా...

తరంగాలు-హైదరాబాద్ :

గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ యూట్యూబర్, బిగ్ బాస్ ఫేం షణ్ముఖ్ జస్వంత్ పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు. తన పరిస్థితి ఏమీ బాలేదని, తాను కొంతకాలంగా డిప్రెషన్ తో బాధపడుతున్నానని చెప్పినట్లు సమాచారం. ఆత్మహత్య ఆలోచనలు వెంటాడుతున్నాయని, డిప్రెషన్ నుంచి బయటపడేందుకే గంజాయి తాగుతున్నానని షణ్ముఖ్ వివరించాడని పోలీసు వర్గాలు

-మిగతా 2 లో

చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్

- బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసుల దాడి అమానుషం...
- కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసమే బిఆర్ఎస్ నాయకుల పై దాడి
- ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష నాయకుల పై దాడి చేయడమేనా
- విచారణ చేసి బాధ్యులపై వెంటనే చర్యలు చేపట్టాలి
- మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

తరంగాలు-హనుమాకోండ

అగ్రం పహాడ్ జాతరలో తలెత్తిన చిన్న వివాదాన్ని సాకుగా చూపిస్తూ 12 మంది బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి విచక్షణ రహితంగా పరకాల ఏసీపి ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్సై దాడి చేయడం హేయమైన చర్య అని మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మేడారం తర్వాత పెద్ద జాతరైన అగ్రం పహాడు

-మిగతా 2 లో

చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్

-మెదటి తరువాయి

జాతరకు దర్శనం కోసం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్నానని ముందుగానే ఏసీపి, ఆలయ ఈవోకు సమాచారం ఇచ్చి వెళ్లిన అక్కడ ప్రధాన గేటు మూసివేశారు. దానితో ధర్మారెడ్డి తో ఉన్న పార్టీ కార్యకర్తలు మరికొంతమంది భక్తులు గేటు వద్దకు చేరి జై తెలంగాణ, జై చల్ల నినాదాలు చెయ్యగా అధికారులు వచ్చి గేటు ఓపెన్ చేశారు. అధికారులు గేటు ఓపెన్ చేయగానే మంది ఎక్కువగా ఉండటం చేత ఒకేసారి నెట్టుకుంటూ వెళ్లడం జరిగింది దానిని సాకుగా చూయించి అదే జాతరలో పనిచేస్తున్న కానిస్టేబుల్ చేత విధులకు ఆటంకం కలిగించారు అని ఆరోపిస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలు12 మందిపై 143, 149, 353 సెక్షన్ల కింద అక్రమ కేసులు బనాయించారని అన్నారు. అక్రమ కేసులు బనాయించడంతో పాటుగా తెల్లవారుజామున 12 మంది ఇండ్ల పైన దాడి చేసి దొంగలను ఈడ్చి కెళ్ళినట్టు ఈడ్చి కెళ్ళి హనుమకొండ లోని టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి తీసుకువచ్చి బట్టలు విప్పించి దాడి చేశారని తెలిపారు. మునుపెన్నడు వినని విధంగా రోకలి బండలు ఎక్కిస్తూ ఒక్కొక్కరిని రెండు మూడు రౌండ్లు పిలుస్తూ దాడి చేశారని అన్నారు. ఇదే విషయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా 24 గంటలు సమయం ఇస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. సిపి మాటను గౌరవించి టైం ఇస్తున్నాం బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోతే 27న చలో ఆత్మకూర్ ను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించి పోలీస్ స్టేషన్ ముందు నిరసన కార్యక్రమం చేస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రతిపక్ష పార్టీల నాయకులపై అక్రమ కేసులు బనాయించి దాడి చేయించడమేన అని ఆయన ప్రశ్నించారు. చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ జాతరలో జరిగిన చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని 12 మంది బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడంతోపాటుగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

సూసైడ్ చేసుకోవాలనుకున్న

-మెదటి తరువాయి

తెలిపాయి. షణ్ముఖ్ సోదరుడు సంపత్ పై ఓ యువతి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సంపత్ ను అదుపులోకి తీసుకునేందుకు ఇంటికి వెళ్లగా అక్కడ గంజాయి సేవిస్తూ షణ్ముఖ్ కనిపించాడు. దీంతో ఇద్దరినీ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గంజాయి ఎక్కడి నుంచి వచ్చిందనే విషయం తెలుసుకునేందుకు షణ్ముఖ్ ను విచారించగా.. తన మానసిక పరిస్థితి బాలేదంటూ షణ్ముఖ్ చెప్పుకొచ్చాడని తెలిపారు. కాగా, షణ్ముఖ్ శనివారమే బెయిల్ పై బయటకు వచ్చిన విషయం తెలిసిందే.

సుదర్శన్ సేతును ప్రారంభించిన ప్రధాని మోడీ

-మెదటి తరువాయి

రూ.979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. 27.20 మీటర్ల వెడల్పుతో, 2.3 కిలోమీటర్ల పొడవు, నాలుగు లేన్లతో ఈ వంతెన నిర్మాణం చేపట్టారు. ఈ బ్రిడ్జ్‌కు ఇరువైపులా 2.5 మీటర్ల వెడల్పైన ఫుట్‌పాత్‌లు కూడా ఉన్నాయి. సుదర్శన్ సేతును ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో నిర్మించారు. బ్రిడ్జ్ ఇరువైపులా భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు ఉంచారు. అంతేగాక నీట మునిగిన పౌరాణిక ప్రాశస్త్య నగరం ద్వారకను సందర్శించారు. అయితే లోక్‌సభ ఎన్నికలకు ముందు మత రాజకీయం కోసమే మోడీ ఈ ఫీట్లు చేస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

ప్రశ్నించాలంటే పార్లమెంటులో గులాబీ జెండా ఎగరాలి



-మెదటి తరువాయి

తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి బీజేపీ జాతీయహోదా ఇవ్వలేదన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యల పరిష్కారానికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ పార్టీకి పట్టంకట్టేలా ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. ఓడిపోయినా ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల పైన పోరాటాలు చేస్తూనే ఉంటానని తెలిపారు. నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తే దాన్ని రద్దు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాజిగిరి బరిలో ఎవరు..?



-మెదటి తరువాయి

బీజేపీ రెండో స్థానంలో నిలవడంతో ఓటు బ్యాంక్ కూడా పెరిగింది. ఇక సీఎం రేవంత్‌రెడ్డి సిట్టింగ్ స్థానం కావడంతో ఈ సెగ్మెంట్ విషయంలో కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. బలమైన అభ్యర్థిని బరిలో దించేందుకు కసరత్తు చేస్తోంది. దరఖాస్తు చేసుకున్న వారితోపాటు కొత్తగా పార్టీలో చేరిన, చేరే నాయకుల్లో ఒకరిని పోటీ చేయించినా ఆశ్చర్య పోనక్కర్లేదు. బీఆర్ఎస్ నుంచి పెద్దగా పోటీ కనిపించడం లేదు. సెగ్మెంట్ పరిధిలోని అన్ని నియోజకర్గాల్లోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నా.. లోక్‌సభ నుంచి పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. టికెట్ ఆశించిన జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరడంతో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కుటుంబానికి లైన్ క్లియర్ అయ్యింది.

బీజేపీ, బీఆర్ఎస్ ముందంజ..

ఇప్పటికే ఇంద్రవెల్లి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించగా.. విజయ సంకల్ప యాత్ర పేరుతో బీజేపీ సైతం ఎన్నికల కదన రంగంలోకి దిగింది. ఇప్పటికే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఈ యాత్ర ముగిసింది. ఈ ఇరు పార్టీలూ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చాయి. ఇదిలా ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నుంచి టికెట్ ఆశిస్తున్న పలువురు అభ్యర్థులు ప్రస్తుతం పార్లమెంట్ పరిధిలో జోరుగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ తరుపున మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి ఉచిత మెడికల్ క్యాంపులతో అన్ని నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. బీజేపీ నుంచి దాదాపు ఏడు నుంచి పది మంది వరకు అభ్యర్థులు వాల్ పోస్టర్లు, భారీ కటౌట్లతో ప్రచారంలోకి దిగారు. కొందరు అభ్యర్థులు సెగ్మెంట్ పరిధిలోని ముఖ్య నాయకులతో సమావేశమవుతున్నారు. ఇక కాంగ్రెస్ ఆశావహులు మాత్రం ఇప్పటి వరకు జనాల్లోకి వెళ్లలేదు.

పోటాపోటీ..

బీజేపీ నుంచి చాలా మంది ఆశావహుల పేర్లు వినిపిస్తున్నాయి. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అధినేత మల్క కొమురయ్య, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బీజేపీ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్‌తోపాటు రూరల్ జిల్లా అధ్యక్షులు హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి పోటీ పడుతున్నారు. కానీ అధిష్టానానికి పంపిన షార్ట్ లిస్టులో మురళీధర్‌రావు, ఈటల రాజేందర్, మల్క కొమురయ్య పేర్లు ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. సినీనటుడు అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, సినీ నిర్మాత బండ్ల గణేష్‌తోపాటు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. టికెట్ కేటాయిస్తే 'మర్రి' పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్టు జిల్లా కాంగ్రెస్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

రాహుల్ యాత్రకు అఖిలేశ్ మద్దతు

-మెదటి తరువాయి

అని రాహుల్ పేర్కొన్నారు. అఖిలేశ్ కూడా సామాజిక మాధ్యమాల్లో భావోద్వేగరీతిలో స్పందించారు. 'స్నేహపూర్వక రథం ప్రేమతో నిండిన సామ్రాజ్యాన్ని చేరుకున్న సమయంలో విద్వేష రాజకీయాలు సమాధి కావాల్సిందే' అని ఆయన పేర్కొన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్ని పక్షాల లక్ష్యం ఒకటేనని, ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ఆ లక్ష్యమని అఖిలేశ్ అన్నారు. ప్రతిపక్షాల ఐక్య వేదిక 'ఇండియా ఫోరం' ప్రధాన కర్తవ్యం బీజేపీని ఓడించడం, అంబేద్కర్ కలలను సాకారం చేయడం అని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో యుపిలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ మధ్య సీట్ల సర్దుబాటు కుదిరిన నేపథ్యంలో రాహుల్ యాత్రలో అఖిలేశ్ భాగం కావడం విశేషం. యుపిలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 17 స్థానాల్లోనూ, 63 స్థానాల్లో సమాజ్‌వాదీ, 'ఇండియా ఫోరం'లోని ఇతర పార్టీలు పోటీ చేయనున్నాయి. ఆగ్రాలో ప్రవేశించడానికి ముందు, రాహుల్ నేతృత్వంలోని జోడో న్యాయ యాత్ర అలీగఢ్ డివిజన్ నుండి అమ్రోహా, సంభాల్, బులంద్‌షహర్, అలీగఢ్, హత్రాస్ మీదుగా సాగింది. ఈ ఏడాది జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభమైన రాహుల్ యాత్ర వచ్చే మార్చి 20న ముంబయిలో ముగియనుంది.

నూతన పవర్ ప్లాంట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి,మంత్రి తుమ్మల

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో కొత్తగూడెం సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సోలార్ పవర్ ప్లాంట్ ను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశవరరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మరియు మన ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత మన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు,మట్టా రాగమయి,మాలోత్ రాందాస్ నాయక్,కోరం కనకయ్య,జారే ఆదినారాయణ,పాయం వెంకటేశ్వర్లు, సింగరేణి కాలరీస్ అధికారులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎస్కే షఫీక్

తరంగాలు/నర్సంపేట:నర్సంపేట పట్టణానికి చెందిన ఎస్కె షఫిక్ ను నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ చేతుల మీదుగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ అందించారు. ఈ సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫిక్ మాట్లాడుతూ నా నియామకాన్ని సహకరించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు . యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిలు చిప్ప నాగ, మోటం రవికుమార్, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్,14వ వార్డు అధ్యక్షులు డిష్ బాబా, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు ములుకల మనీష్, గోక వేదప్రకాష్, న్యాతని రాంప్రసాద్, చెన్నబోయిన సాయిశ్రావణ్ దాస్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

హాజరు కాలేను

-మెదటి తరువాయి

కేసులో ఏవైనా ప్రశ్నలకు సమాధానం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరవ్వడానికి అందుబాటులో ఉంటానని తెలిపారు. 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదనీ, 2022 డిసెంబరులో అప్పటి విచారణాధికారి ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో జారీ చేసిన నోటీసుకు ప్రస్తుత నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందని అభ్యంతరం చెప్పారు. 41ఏ కింద ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదనీ, నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తున్నదని లేఖలో వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావిస్తోందని అన్నారు. ఈ సమయంలో విచారణ పేరిట ఢిల్లీకి పిలవడం ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగించనుందనీ, ఇది ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందని తెలిపారు. నన్ను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చారని ప్రస్తావించారు. సుప్రీం కోర్టులో ప్రభుత్వం ఇచ్చిన హామీ సీబీఐకి కూడా వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. గతంలోనూ సీబీఐ బందం హైదరాబాద్‌లోని నా నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించాననీ, నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే దేశ పౌరురాలిగా సీబీఐ దర్యాప్తునకు ఎప్పుడైనా తప్పకుండా సహకరిస్తానని కవిత పేర్కొన్నారు.

ఉద్యోగం సాధించిన వాలీబాల్‌జాతీయ క్రీడాకారిణి మా

-యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...
-భవిష్యత్ మార్గ నిర్దేశానికి చదివే మూలాధారం...
-సెర్ప్-డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య...

తరంగాలు/వర్ధన్నపేట:యువత కృషి, పట్టుదల, దృఢ సంకల్పంతో లక్ష్య సాధనే ధ్యేయంగా కృషి చేస్తే పేదరికం చదువుకు అడ్డురాదని నల్లబెల్లి విద్యార్థిని వాలీబాల్ జాతీయ క్రీడాకారిణి తాటికాయల మానస అందుకు నిదర్శమని సెర్ప్-డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో ఎక్లేసియా చర్చ్ పాస్టర్ కొండేటి సుమన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గురుకుల విద్యసంస్థల్లో ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగానికి ఎంపికైన తాటికాయల మానసకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీసీ గోలి కొమురయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ తాటికాయల ఎల్లయ్య, సంఘ పెద్దలు గ్రామస్తులు మానసకు పుష్పగుచ్చం అందించి అభినందించారు. అనంతరం మానసను ఆమె తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి యువత బావి భారత పౌరులుగా ఎదగడమే కాకుండా భవిష్యత్ మార్గ నిర్దేశానికి చదివే మూలాధారమని గ్రహించాలని సూచించారు. చదువుకు పేదరికం అడ్డు రాదని నిరూపించిన మానసను యువత ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎల్లయ్య, అన్నపూర్ణ సుమన్, గ్రామస్తులు బిర్రు కరుణాకర్, సంఘ పెద్దలు బిర్రు ఎల్లయ్య, స్వరూప ,విజయ ,కిష్టాపూర్, గోలి పుల్లయ్య ,శోభ, రజిత తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురం పంచాయతీ “ అధికారిణి “ రూటే సపరేటు

-ప్రశ్నిస్తే కేసులు - భయపడుతున్న గ్రామపంచాయతీ ప్రజలు.
-రెండు సంవత్సరాలుగా శుభ్రానికి నోచుకోని వాటర్ ట్యాంకులు
-వాటర్ ట్యాంకులో బ్లీచింగ్ వేసిన పాపాన పోలే
-ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదా
-కని చూపుమేరలో కనిపించని పారిశుద్ధ్య నిర్వహణ ఆ పంచాయతీ సొంతం.

పినపాక, 25, తరంగాలు న్యూస్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు ,మండలాలు, పంచాయతీల పునర్విభజన చేయడం జరిగింది. తద్వారా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో నెలకొన్న ఇబ్బందులను తీర్చే ఉద్దేశంతో కొన్ని అధికారాలను వారికి అందించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధను పరిష్కారాన్ని చూపించే ఉద్దేశంతో పంచాయితీ కార్యదర్శులను నియమించడం జరిగింది. దీని ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లటం ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడడం గ్రామ పంచాయతీల్లో అధికారుల సూచనల మేరకు ప్రజలకు అందాల్సిన సౌకర్యాలపై దృష్టి సారించడం పంచాయతీ కార్యదర్శుల బాధ్యత, అదే వారి పని. ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే.

-గ్రామ ప్రజలతో వివాదాలు - విధులపై నిర్లక్ష్యం :

సీతారాంపురం పంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యాలయంలో కేవలం విధి నిర్వహణలో ఉన్నానని తెలపటానికి మాత్రమే సంతకం కోసం ఇక్కడికి వస్తారని మా సమస్యలపై ఆమెకు ఏమాత్రం పట్టదని, అడిగితే కేసులు పెడతానంటూ ఎదురు దాడి చేస్తుందని ప్రజలు వాపోయారు. పారిశుద్ధ్య నిర్వహణ ,గ్రామంలో ఉన్న తాగునీటి ట్యాంకు శుభ్రం చేయడం పై ఎన్నిసార్లు ప్రశ్నించిన స్పందన శూన్యమని అసలే రానున్న వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లోని ప్రజలందరూ ఇదే నీటిని తాగుతున్నామని ,గ్రామంలో ప్రజలు ఆ తాగునీరు సేవించడం వలన ఎదురయ్యే అనారోగ్యాలకు ఎవరు బాధ్యులని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు రెండు సంవత్సరాలు గడిచినా కూడా తాగునీటి ట్యాంకులు శుభ్రం చేయించకపోవడం ఆమె అధికార నిర్లక్ష్యం అర్థం చేసుకోవచ్చని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.

- గడచిన రెండు సంవత్సరాలుగా శుభ్రం చేయని మంచినీటి ట్యాంకు

గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకును నెలకు ఒక్కసారి కూడా శుభ్రపరచకుండా కొన్ని సంవత్సరాలుగా నడిపించటం, కనీసం బ్లీచింగ్ పౌడర్ సౌకర్యాన్ని కూడా అందుబాటులో ఉంచకపోవడం, తక్షణమే తాగునీటి ట్యాంకును శుభ్రపరచడం, ఇతర సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. కేవలం రిజిస్టర్లో సంతకం పెట్టి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లడం, పంచాయతీ వర్కర్లతో ఫోటోలు దిగటం ఆమె దినచర్యగా మారిందని అటువంటి అధికారిణి ప్రవర్తనలో మార్పులు తీసుకువచ్చి పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని

ఎంపీఓ వెంకటేశ్వరరావు దీనిపై దృష్టి సారించి తగు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు .అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి మరి.

యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 286వ రోజు అన్నదాన కార్యక్రమం

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి: యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన నుగూరి లక్ష్మీ నారాయణ - రమాదేవి దంపతుల కుమారుడు సాయి కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా నుగూరి లక్ష్మీ నారాయణ - రమాదేవి దంపతులు సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 286వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నుగూరి లక్ష్మీ నారాయణ - రమాదేవి , నుగూరి సాయి కృష్ణ , క్రాంతి , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

పాత ప్రభుత్వం పద్ధతులు ఆలోచనలు మానుకోవాలి

- స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి
- యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయండి
-ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం
- యాదాద్రి థర్మల్ పవర్ సంపద రాష్ట్ర పజలందరికీ ఉపయోగపడాలి
- డిప్యూటీ సీఎం బట్టి

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో నిర్లక్ష్యం,ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలను సహించబోమనీ,యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు అధికారుల సమీక్ష సమావేశంలో బట్టి మండిపడ్డారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్టును సందర్శించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందుగా థర్మల్ పవర్ స్టేషన్లో స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, అధికారులు, కాంగ్రెస్ నేతలు మంత్రుల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రాజెక్టు పురోగతిపై చక్కటి ప్రజెంటేషన్ ఇచ్చినందుకు డిప్యూటీ సీఎం అధికారులను అభినందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుతం మంత్రులుగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ఈ ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉందని గతంలో వీరిద్దరూ ఎంపీలుగా ఉన్న క్రమంలో ప్రాజెక్టు పురోగతికి కృషి చేశారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికి ఇద్దరు మంత్రుల సంపూర్ణ సహకారం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రెండుసార్లు ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంచడంతో బడ్జెట్ భారీగా పెరిగిందని ఫలితంగా రాష్ట్ర ఖజానాకు భారంగా మారిందని, ప్రజలకు ఆందోళన కలుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయకపోతే మోయలేని భారంగా మారుతుంది అన్నారు. అందుకే పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాం, ఈ క్రమంలోనే థర్మల్ పవర్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. గతంలో హైదరాబాదులో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉన్న స్కిల్డ్, అన్ స్కిల్డ్ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న అన్ స్కిల్డ్ లేబర్ ఎక్కడి నుంచి వస్తున్నారు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత స్థానికులకే అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరితగతన ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఒక వ్యవస్థను, ఓ సమర్థమైన అధికారిని నియమించుకోవాలని సూచించారు. రోడ్లు, రైల్వే వంటి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారి మంత్రులతో, ఉన్నత స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటారని సూచించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు ఓ పాలసీని రూపొందించాలని అధికారులు భావిస్తే అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన ఎల్లవేళలా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక విద్యుత్తు రంగాల వైపు వెళుతున్నారని వివరించారు. సోలార్, హైడ్రో, విండ్ ఎనర్జీ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాలు విస్తృతంగా పెరుగుతున్నాయి, అవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలోపు యాదాద్రి థర్మల్ పవర్ పనులు పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వం యాదాద్రి, భద్రాద్రిలో థర్మల్ వైపు ముగ్గు చూపిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్తు తక్కువ ధరకు, కాలుష్యరహితంగా అందుబాటులోకి వస్తుందన్నారు. బీహెచ్ఈఎల్ పేరున్న ప్రభుత్వ రంగ సంస్థ యాదాద్రి పనులు త్వరగా పూర్తి చేయకపోతే ఆ సంస్థకు చెడ్డ పేరు వస్తుందన్న విషయాన్ని సంస్థ అధికారులు, ఇంజనీర్లు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. పాత ప్రభుత్వం ఆలోచనలు, అలవాట్లు పద్ధతులు మార్చుకోకపోతే ప్రాజెక్టు వ్యయం పెరిగి ప్రతి రూపాయి రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారుతుంది అన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన ముడి పదార్థాలు అందించేందుకు మైనింగ్ కార్పొరేషన్ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. అవసరమని భావిస్తే వారితో సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఈ ప్రాజెక్టు సంపద రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడాలి ఏ కొందరి వ్యక్తుల పరం కాకూడదన్నారు. ఈ ఆశయం నెరవేర్చే క్రమంలో అధికారులు ఎటువంటి బెదిరింపులకు లొంగాల్సిన పని లేదన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకు 24/7 తనతోపాటు సీనియర్ మంత్రులు, అధికార యంత్రాంగం అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు కనిపిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రాజెక్టు పురోగతి పనుల గురించి ప్రశ్నించగా ఏడాది సెప్టెంబర్ లో రెండు యూనిట్ల ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ను పూర్తిస్థాయిలో ఉత్పత్తి చేస్తామనీ, మార్చి 20 25 నాటికి మొత్తం ఐదు యూనిట్ల ద్వారా నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెస్తామని వివరించారు. ప్రాజెక్టు ద్వారా వచ్చే కాలుష్యం, కలుషితనీరు మూలంగా స్థానికులకు ఎదురయ్యే ఇబ్బందులు వాటి పరిష్కారానికి తీసుకునే మార్గాల గురించి డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న నేపథ్యంలో జీరో పర్సెంట్ ధూళి బయటికి వెళ్లకుండా నిర్మాణం జరుగుతుందని వివరించారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే బూడిద ఆధారంగా ఇతర ప్రాంతాల్లో పలు ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎప్పటికప్పుడు బూడిదను ఇతర ప్రాంతాలకు విక్రయిస్తామన్నారు. స్థానికంగా వినియోగించే నీటిని తిరిగి శుద్ధి చేసి ప్రాజెక్టు అవసరాలకే వినియోగిస్తామని తెలిపారు. స్థానికంగా ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న రుణాలు వాటి వడ్డీ రేట్ల గురించి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రశ్నించారు. కమర్షియల్ బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీ రేటు ఉంటే దానిని తగ్గించాలని కోరే అవకాశం ఉందని ఎంపీగా పనిచేసిన సమయంలో తనకు ఆ అనుభవం ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి కారణాలను మంత్రి ఉత్తమ్ అడిగి తెలుసుకున్నారు. కరోనా మూలంగా ఆరు నెలలపాటు పనులు నిలిచి ఇతర రాష్ట్రాల కార్మికులు స్వస్థలానికి వెళ్లిపోయిన విషయాన్ని వివరించారు. స్థానికంగా ఏ గ్రేడ్ కు చెందిన బొగ్గును వినియోగిస్తారు ప్రస్తుతం సింగరేణిలో వినియోగిస్తున్న బొగ్గు గ్రేడ్ వివరాలను మంత్రి ఉత్తమ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ఎన్ని క్వార్టర్స్ అందుబాటులో ఉన్నాయి, ప్రాజెక్టు వినియోగంలోకి వచ్చేసరికి ఎన్ని క్వార్టర్స్ నిర్మిస్తారు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా, సబ్ కాంట్రాక్టులు, ఇతర చిన్న చిన్న పనుల్లో స్థానికులకే అవకాశం కల్పించడం ద్వారా చేయూతనివ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను కోరారు. ప్రాజెక్టు చేపట్టిన నాటి వ్యయం, ఆ తర్వాత రెండు సార్లు పెంచిన అంచనాలను అధికారులు వివరించారు. ప్రస్తుతం పవర్ ప్లాంట్ లో జరుగుతున్న అన్ని రకాల అభివృద్ధి పనులను వీడియో ప్రజెంటేషన్ రూపంలో మంత్రుల బృందానికి వివరించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సీఎం డి. సయ్యద్ అలీ రిజ్వీ, ట్రాన్స్కో డైరెక్టర్ అజయ్, పవర్ ప్లాంట్ సి. ఈ. సమ్మయ్య, నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నేదునూరి రామస్వామి కుమారుడు నేదునూరి శ్రీనివాస్ ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. అనంతరం మంద సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజన్ బాబు, తోకల లక్ష్మారెడ్డి, సునీల్, ఎర్ర ప్రకాష్ యూత్ నాయకులు చరణ్, గొర్రె కిరణ్, శేశి మరియు 65వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వరంగల్ ఎంపీ టికెట్ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలి

-మాజీ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన..

-మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్..

తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:టిఆర్ఎస్ పార్టీ నుండి మాదిగ సామాజిక వర్గానికి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని కోరుతూ హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని టిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ స్వగృహంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌ.సలహాదారు సీనపెల్లి కొమురయ్య , వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి సూరారపు నిరంజన్ , రాష్ట్ర నాయకులు పసునూరి మనోహర్ , రదపాక పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు

జడ్జి కృష్ణమూర్తి ని కలిసిన టియు డబ్ల్యు జే ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టులు

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి: హనుమకొండ కోర్టులో హనుమకొండ జిల్లా జడ్జీ ఎం కృష్ణమూర్తి, జే ఉపేందర్ రావు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి తో పాటు హనుమకొండ అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యారవ శ్యాంసుందర్ రెడ్డి లను ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టులు అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా జడ్జి ఎం కృష్ణమూర్తి కి ఉర్దూ జర్నలిస్టుల తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందులో సైన్ బోర్డులో ఇంగ్లీష్, తెలుగు లాగా ఉర్దూలో కూడా పేర్లు ఉండాలని కోరడం తో అందుకు జడ్జి ఎం కృష్ణమూర్తి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, కార్యదర్శి ఎం ఎ నయీం, కోశాధికారి మహ్మద్ అమీర్ , సలహాదారులు వహీద్ గుల్షన్, ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షులు ఎండీ అక్రం, ఎండి మున్వర్, ఉప కార్యదర్శి రియాజుద్దీన్, ఆర్గనైగింగ్ సెక్రెటరీ యాహియ జబ్రీ ,సీనియర్ జర్నలిస్టులు హుస్సేన్ పాషా, ఎండి మోయిన్, ఎండీ కాదర్,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఎసిపి సమక్షంలో చచ్చేలా చితకబాదిన ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్

-సామాన్యులపై పోలీస్ ల దౌర్జన్యం

-పరకాల ఏసిపి సమక్షంలో అక్రమ అరెస్టు..

-చట్టాన్ని రక్షించవల్సిన పోలీస్ లే భక్షకులుగా మారిన వైనం..

-కాంగ్రెస్ నాయకుల మెప్పుకోసం పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు..

-భాదితులకు న్యాయం చేయాలంటూ సీపీని కలిసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి. మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేష్..

-24 గంటలు సమయం కోరిన సిపి..

-భాదితులకు న్యాయం జరగకుంటే హైకోర్టును,హ్యూమన్ రైట్స్ ని ఆశ్రయిస్తాం..

-హనుమకొండ జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి,మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేష్ మాట్లాడుతూ..



తరంగాలు /హన్మకొండ జిల్లా ప్రతినిధి: హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో సమ్మక్క -సారాలమ్మ జాతర సందర్భంగా 23వ తేదీన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దంపతులు దర్శనం చేసుకొని వస్తున్న క్రమంలో అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు దర్శనంకు వెళ్తున్నారు. అక్కడ ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు చల్లా ధర్మారెడ్డి చూసి జై కాంగ్రెస్ అని నినాదాలు చేయడంతో చల్లా వర్గం వారు జై చల్లా అని నినాదాలు చేయడంతో కొంత ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కానీ అక్కడ ఎలాంటి ఘర్షణ వాతావరణం గాని, గొడవలు గాని జరగలేదు. అందుకు సాక్ష్యం పోలీసులే..ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలు ప్రశాంతత వాతావరణంతో తల్లుల దర్శనం పూర్తి చేసుకున్నారు. కానీ ఆదివారం తెల్లవారుజామున 04:00 గంటలకు పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ లు ఆత్మకూరు, దామెర మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన కొంత మంది ప్రజాప్రతినిధులను, బి.ఆర్.యస్. కార్యకర్తలను దాదాపు 11 మంది వరకు తీసుకొని వేరే వేరే పోలీస్ వాహనంలో దాదాపు ఒక గంట వరకు రోడ్ల మీద ప్రభుత్వ వాహనంలో తిప్పి చివరకు సుమారు 05:30 గంటల ప్రాంతంలో హనుమకొండ లోని ఎన్ఐటి సమీపంలోని టాస్క్ ఫోర్స్ ఆఫీస్ నందు తీసుకొని వెళ్లి 11 మందిని పరకాల ఎసిపి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ చెప్పుకోలేని చోట విచక్షణ రహితంగా కొట్టినారు. ఈ చర్య వెనకాల జిల్లా మంత్రి భర్త హస్తం,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశం రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. అయితే జాతర ప్రాంగణంలో గొడవ వాతావరణం లేకపోయినా పోలీస్ ఓవరయాక్షన్ చేసి ఒక ఉగ్రవాదులు, స్మగ్లర్ల కోసం చేసే ఆపరేషన్ ని తలపించేలా సాధారణ ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలను పోలీస్ లు టాస్క్ ఫోర్స్ కి ఆఫీస్ తీసుకువెళ్లి వారు చెప్పిన పేర్లు అడుగుతూ ఫోన్ లో వినిపించుకుంటు కొట్టడం అనేది పైశాచికతత్వంగా ఉందని అన్నారు. చట్టాలను గౌరవించి అందరిని సమానంగా చూసే పోలీస్ లు ఇలా చేయడం సమాజానికి హాని కలిగించేలా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటే అక్రమ కేసులు పెట్టి ప్రజలను కొట్టించడమేనా అని ప్రశ్నించారు. భాదితులకు న్యాయం చేయాలని పరకాల షబ్ డివిజన్ పోలీసుల తీరును ఖండిస్తూ వరంగల్ సిపి ని కలవడం జరిగిందని తెలిపారు. సిపి 24 గంటల సమయం ఇవ్వాలని, తప్పకుండ భాదితులకు న్యాయం చేస్తామని సిపి హామీ ఇచ్చారని తెలిపారు. సిపి ద్వారా కూడా భాదితులకు న్యాయం జరగకుంటే ఈ నెల 27 న చలో ఆత్మకూరు కార్యక్రమం చేపడతామని, అదేవిధంగా హ్యూమన్ రైట్స్ మరియు హైకోర్టుకు ఆశ్రయిస్తామని తెలిపారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలోని ఇలాంటి చర్యలు ఎక్కడా లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే 30 ఏండ్ల కింద చరిత్ర మళ్లి వచ్చిందన్నారు.

బాధితుల వివరాలు:

ఎం.డి జాకిర్ అలీ, వైస్ ఎపిపి ,దామెర మండలం. రేవూరి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి ఆత్మకూర్ మండలం, నేరెళ్ల కమలాకర్, మాజీ ఎంపిటిసి, ముస్త్యాలపల్లి గ్రామం, దామెర మండలం రేగుల కిషోర్, అక్కంపేట గ్రామం, ఆత్మకూరు మండలం వేల్పుల గణేష్, పెద్దాపూర్ గ్రామం, ఆత్మకూర్ మండలం, ఆవుల శ్రీనివాస్, అగ్రంపాడ్ గ్రామం, ఆత్మకూరు మండలం వంచ సాంబశివ రెడ్డి, అగ్రంపాడ్ గ్రామం, ఆత్మకూరు మండలం కూస కుమారస్వామి, మాజీ సర్పంచ్, అక్కంపేట గ్రామం, ఆత్మకూరు మండలం కాంతాల రవీందర్ రెడ్డి, గూడెప్పాడ్ గ్రామం, ఆత్మకూర్ మండలం కాంతాల కేశవ రెడ్డి, గూడెప్పాడ్ గ్రామం, ఆత్మకూరు మండలం.

యేసయ్య దీవెనలు అందరికీ ఉండాలి

-వరంగల్ ఎంపీ అస్పిరెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:యేసయ్య దీవెనలు అందరికీ ఉండాలని వరంగల్ ఎంపీ అస్పిరెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం హాసన్ పర్తి కేంద్రంలోని సి బి సి సెంటర్ బాప్టిస్ట్ చర్చ్ లో పాస్టర్ జాన్సన్ సంఘ పెద్దలు కలిసి వరంగల్ ఎంపి ఆస్పిరెంట్ డాక్టర్ రామకృష్ణ కోసం ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగరాజుగారు అన్ని విధాలా క్రైస్తవులను ఆదుకుంటారాన్నారు. పేదలకు విద్య వైద్యం లో రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలనందిస్త అని రామకృష్ణ అన్నారు. మా అమ్మమ్మ ఊరు పక్కనే వున్న కేశవపూర్ అయినందున హాసన్పర్తి గ్రామంతో మంచి అనుబంధం వుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల సదానందం, జన్ను సదానందం గారు, జూపాక నాగరాజు గారు మరియు సంఘ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు బయలుదేరిన "అండర్-14 వరంగల్ జట్టు"

తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ఫిబ్రవరి 26, 27, 28, 29 తేదీలలో జరిగే 67వ ఎస్.జి.ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) అండర్-14 రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనెందుకు వరంగల్ జిల్లా అండర్ -14 బాలుర జట్టు క్రీడాకారులు బయలుదేరినట్లు ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ బొబ్బిలి వెంకన్న తెలిపారు. ఆదివారం హన్మకొండ లోని జేఎన్ఎస్ గ్రౌండ్ లో వరంగల్ జిల్లా అండర్ -14 బాలుర క్రికెట్ జట్టు క్రీడాకారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ వరంగల్ జిల్లా సెక్రెటరీ బొబ్బిలి వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో క్రీడాకారులు క్రమశిక్షణ యుతంగా మెదలాలని, సమిష్టి ఆట తీరును కనబరిచి, టోర్నమెంట్ లో విజయం సాధించి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ సెక్రటరీ మార్నేని ఉదయ్ భాను రావు, డి.ఎస్.ఎ. హన్మకొండ క్రికెట్ కోచ్ మహమ్మద్ అఫ్జల్, సీనియర్ క్రీడాకారులు బండారి ప్రభాకర్, కాకతీయ క్రికెట్ అకాడమీ కోచ్ అస్లాం, డి.ఎస్.ఎ. వరంగల్ క్రికెట్ కోచ్ ఎర్ర సుమన్, సీనియర్ క్రికెట్ ప్లేయర్ మట్టెడ కుమార్, క్రికెట్ కోచ్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

శంకర్ కు ఎలాంటి హాని జరిగినా పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే

-జర్నలిస్ట్ శంకర్ పైన జరిగిన హత్యాయత్నం వెనకనున్నది సీఎం రేవంత్ రెడ్డినే

- బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

తరంగాలు/హైదరాబాద్:కొడంగల్ లో జరుగుతున్న రైతుల భూకబ్జాల పైన నిజాలు వెల్లడించినందుకే శంకర్ పైన దాడి చేశారని,భవిష్యత్తులో శంకర్ కు ఎలాంటి హాని జరిగినా పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డి వహించాల్సి ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ఆదివారం జర్నలిస్ట్ శంకర్ ను తుర్కయంజాల్ లోని ఆయన ఇంటిలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్మార్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ శంకర్ పై జరిగిన దాడి విషయంలో పోలీస్ అలసత్వాన్ని, ప్రభుత్వ పక్షపాత వైఖరిని ప్రధాన ప్రతిపక్షంగా ఎండగడతామని హెచ్చరించారు. ఆయనపై జరిగిన దాడికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలన్నారు. కొడంగల్ లో రైతులకు సంబంధించిన భూముల కబ్జాల విషయాన్ని బయటకు తీసుకువచ్చినందుకే జర్నలిస్టు శంకర్ పైన కాంగ్రెస్ గుండాలు దాడి చేశారన్నారు. నిజాలను నిర్భయంగా బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న శంకర్ పైన, రాజ్యాన్ని అడ్డుపెట్టుకొని, పోలీసులను అడ్డుపెట్టుకొని అంతమొందించాలన్న ఈ ప్రభుత్వ ప్రయత్నం అదృష్టవశాత్తు విఫలమైందన్నారు. భవిష్యత్తులో శంకర్ పైన దాడులకు తెగబడితే ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. శంకర్ పైన పకడ్బందీగా గత కొద్ది రోజులుగా రెక్కి నిర్వహించి మరీ పదుల సంఖ్యలో వచ్చిన కాంగ్రెస్ గుండాలు ఆయనను అంతమొందించే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్థానికులు, సీసీ కెమెరాల సాక్ష్యంగా ఉండడంతో వారి కుట్ర ఫలించలేదన్నారు. శంకర్ లేవనెత్తుతున్న ప్రశ్నలను తట్టుకోలేకనే ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయన పైన దాడికి తెగబడిందని ఆరోపించారు. శంకర్ ను అంతమొందించేందుకు భౌతికంగా దాడి చేసినా, స్థానిక పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేయకుండా అలసత్వం పక్షపాతం చూపించారన్నారు. పోలీసుల పక్షపాత వైఖరిపైన ప్రధాన ప్రతిపక్షంగా అవసరమైన కార్యాచరణ చేపడతామన్నారు. ఈ విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని రాష్ట్ర డిజిపిని కేటీఆర్ కోరారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబంపైన అడ్డగోలుగా మాట్లాడినా, ప్రభుత్వంపైన అనేక అసత్య ప్రచారాలు చేసినా, పది సంవత్సరాలపాటు ప్రభుత్వంలో ఉన్న ఏనాడు కూడా భౌతిక దాడులకు పాల్పడలేదని కేటీఆర్ గుర్తు చేశారు. జర్నలిస్టు శంకర్ ను అంతమొందించే ప్రయత్నం చేసినా, గతంలో మాట్లాడిన జర్నలిస్టు సంఘాలు ఈరోజు మౌనంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. అయితే ఈ రోజు జర్నలిస్టు శంకర్ కి జరిగిన పరిస్థితి, రేపు అందరూ జర్నలిస్టులకు జరిగే ప్రమాదం ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వ అణచివేత చర్యలపైన స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం తుర్కయంజల్ లోని శంకర్ ఇంటికి వెల్లిన కేటీఆర్, ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కేటీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ని పరామర్శించి భరోసాని ఇచ్చారు.